













దాచుకుంటారు. దీని ఆకులు, పండ్లు మొదలు బెరడు వరకూ అన్నీ పనికొచ్చేవే. అందుకే దీన్ని 'ట్రీ ఆఫ్ లైఫ్'గా పిలుస్తారు. అక్కడి జనం దీని చుట్టుపక్కల ఇండ్లు కట్టుకుంటారు.

**మంచినీటి కోసం...**

ఉష్ణమండల ప్రాంతమైన ఆఫ్రికాలోని చాలా దేశాల్లో వేసవిలో నీటికి కటకటగానే ఉంటుంది. అక్కడి ఆదివాసీలు బేవోబాబ్ చెట్ల తొర్రల్లో వానాకాలం నాటి నీరు.. ఎండాకాలం వచ్చినా స్వచ్ఛంగా ఉండటాన్ని గమనించారు. ఏమాత్రం దుమ్మూధూళీ కూడా చేరకపోవడంతో వాటిని తాగి చూశారు. అంతేకాదు, ఈ తొర్రల్లో నీరు నిల్వ ఉన్నా చెట్టు లోపలి భాగం కుళ్లలేదని గుర్తించారు. దీంతో ఆ చెట్టుకు పెద్ద తొర్రలు చేసి, వానాకాలంలో అందులో నీటి నిల్వ ప్రారంభించారు. కొన్నివేల లీటర్ల నీళ్లు ఈ చెట్టు కాండంలో పడతాయి. నీళ్లు పోయడం పూర్తయ్యాక లోహపు రేకు సాయంతో దీన్ని మూసేస్తారు. చెట్టు లోపలి భాగం ఈ నీటిని శుద్ధి చేస్తుంది. అంతేకాదు, తొలిచాక ఏర్పడ్డ కొత్త పొర నీటిని నిల్వ ఉంచేందుకు తొడుగులా పనిచేస్తుంది. మడగాస్కర్‌లోని మహాఫలి పీఠభూమిలోని మహాఫలి, యాంటంద్రాయ్ జాతుల్లోని సుమారు 20 వేల మంది ఇలాంటి నీటి వసతి మీదే బతుకుతున్నారు. ఇక్కడి ఆంపటక గ్రామంలో సుమారు 500 మంది జనాభాకు 300 బొవాబాబ్ చెట్లున్నాయి. ఒక్కో కుటుంబం కొన్ని చెట్లను తీసుకుని అందులో నీటిని దాచుకుని రక్షిస్తుంటుంది. ఈ చెట్లకు వీళ్లు పేర్లు కూడా పెట్టుకుంటారు. (గ్యాంబెల్లె (పటిష్టమైనది), మలైంద్రానో (నీ



టిని ఇష్టపడనిది..ఇలా). సహజంగా నీళ్లు దొరికే వసతులన్నీ అడుగంటాక, వీటిని తెరిచి వాడుకుంటారు. మొత్తంగా ఈ చెట్లు అక్కడి వాళ్లకి మంచినీళ్ల ట్యాంకులుగా పనికొస్తున్నాయన్న మాట... ఊరికో చిత్రం కదూ! ■